కథ

# పంకజం సెంటర్

**- తొత్తడి గణపతిరావు**

"తాతయ్యా పంకజం సెంటరంటే.... పెద్ద సెంటరా...ఎంతుంటుంది? మన నాలుగు ఈదుల సెంటరంతుంటదా?"

"ఆ....సానా పెద్దదిరా..." అరగంట నుంచి వసపిట్టలా వాగుతున్న పదేళ్ళ మనవడి ప్రశ్నలకు జవాబులు చెప్పడానికి విసిగిపోతూ అన్నాడు ముసలాయన.

"ఏం బాబూ పంకజం సెంటరు కెళ్తావా?" బస్సులోని ఓ గిరజాల జుట్టువాడు నవ్వుతూ అన్నాడు.

"అవునండీ. నేనెప్పుడూ చూడలేదు. అక్కడికే ఎల్తున్నాం...బాగా పెద్దదేనాండీ" కళ్ళు తిప్పుతూ ఆతృతగా అడిగాడా అబ్బాయ్.

"ఒరేయ్! కుర్రాడికి పంకజం సెంటరు చూడాలని చాలా ఉబలాటంగా ఉందిరోయ్" అంటూ అదోలా నవ్వుతూ పక్కనున్న సిల్కులాల్చీ వాడ్ని మోచేత్తో పొడుస్తూ అన్నాడు గిరజాల జుట్టు.

"సర్లేరా ఏదో చిన్నపిల్లాడు తెలియక అన్నాడు.చూడబోతే వాడికన్నీ చెప్పి వాడ్ని పాడు చేసేట్టున్నావు. ఊరుకో"

వాళ్ళమాటల్లోని అంతరార్ధం అర్థం కాని ఆ చిన్ని మనసులో ఉత్సుకత మరింత పెరిగిపోయింది. 'చెప్పండి సార్ పంకజం సెంటరు అంత బావుంటుందా? అంత పెద్దదా'

'ఆ చాలా పెద్దది.... అంత పెద్ద సెంటరు.... నువ్వేటి మీ తాతకూడా చూసి ఉండడు.....' నర్మగర్భంగా మాట్లాడుతూ పెద్ద పెట్టున నవ్వాడు గిరిజాల జుట్టువాడు.

ఆదే బస్సులో వాళ్ళ సీటుకు మరో రెండుసీట్ల తర్వాత విండో ప్రక్కన కూర్చున్న మోహన్ కీమాటలన్నీ విన్పిస్తున్నాయ్. వాళ్ళ మాటల్లో శ్లేష, వాళ్ళ వెకిలి నవ్వులు వింటుంటే వంటిమీద తేళ్ళు జెర్రులు పాకుతున్నట్లే ఫీలవుతున్నాడు. లేచి ఆగిరిజాల జుట్టువాడ్ని పట్టుకొని ఆ చెంపా ఈ చెంపా వాయించాలనే ఉంది. కాని ఆవేశానికిది సమయమూకాదు. సందర్భమూ కాదు.

అయినా వీళ్ళనే మాటేమిటి? చాలా ఏళ్ళుగా ఆ సెంటరుకు ఆ పేరు స్థిరపడిపోయింది. పక్కనే పెద్ద పెద్ద గ్రామాలున్నాయ్. ఆ గ్రామాల్లో నాయకులున్నారు. డాక్టర్లున్నారు. ఏక్టర్లున్నారు. బిజినెస్ పీపుల్ వున్నారు. ఎవరిపేరుతోనూ ఆ సెంటర్ గుర్తింపబడలేదు. కాని పంకజం.... పంకజం .... దేవతలాంటి పంకజం పేరుతో ఆ సెంటర్ పంకజం సెంటరుగా పిలవబడుతుంది. కాని....దేవతలాంటి పంకజం అనేది మోహన్ ఒక్కడికే పరిమితం...ఆ చిన్న పిల్లాడి ప్రశ్నలు... పంకజం సెంటరుగూర్చి

**సౌందర్యం కన్నా శృంగారం కన్నా సంస్కారం గొప్పదని చాటిచెప్పిన కథ**

తెల్సుకోవాలన్న వాడి ఆతృత గమనిస్తూ గతంలోకి జారు కున్నాడు.

* * *

మోహన్ పదహారేళ్ళ వయసులో ఉన్నప్పుడు స్కూలు కెళుతూ పంకజం సెంటర్‌లో హాట్ టీ తాగుతూ అందరిలానే పంకజం ఎలా ఉంటుంది? ఒక్కసారి పంకజాన్ని చూస్తే బావుండును. జన్మ ధన్యమయిపోద్ది అని అనుకున్నవాడే.

ఓరోజు యధాలావంగా ఆ సెంటర్‌లో టీ త్రాగుతూ పంకజం మేడవైపు చూస్తుండగా రోడ్డు ప్రక్కన ఓ అంబాసిడర్ కారు ఆగింది. కార్లోంచి సిల్కులాల్చీ...గిరజాల జుట్టు.... పెద్ద మీసాలాయన దిగి పంకజం మేడవైపు నడుస్తున్నాడు.

'జమిందారుగారు...జమిందారుగారు' సెంటర్‌లో గుసగుసలు విన్పించాయ్. అందరూ జమిందారువైపు చూస్తున్నారు. అది జమిందారు మీద గౌరవంతోను....భక్తితోనోకాదు. జమిందారుకి ఆహ్వానం పలకడానికైనా పంకజం బయటకొస్తుంది. ఒక్కసారి చూసి తరించి పోవాలని. పంకజం ఇంటి తలుపులు తెరుచుకున్నాయ్. ఓ మెరువు మెరిసినట్టు మరో మెరువు తోడయినట్లు పంకజం రావడం.... ఓ నవ్వు నవ్వడం జమిందారు గార్ని లోపలికి తీసుకెళ్ళడం క్షణాల్లో జరిగిపోయింది.

ఓ పది నిమిషాలు గడిచాక.... జమిందారు చేయిపట్టుకుని పంకజం బయటి కొచ్చింది. మోహన్ పంకజాన్ని చూడటం అదే మొదటిసారి.

మోహన్ ఏదో ప్రపంచంలోకి వెళ్ళిపోయినట్లు ఫీలయ్యాడు. మనసు దూదిపింజెలా అయిపోయి ఏదో మధురానుభూతికి లోనయ్యింది. సూపర్బ్.... మనుషుల్లో ఇంత అందమయిన వాళ్ళుంటారా? పురాణాల్లో దేవతల గూర్చిన వర్ణనలు చదివితే అవన్నీ అతికినట్టున్నాయ్ ఈమె అందానికి అనుకున్నాడు మోహన్. ఇన్నాళ్ళు పంకజాన్ని కేవలం ఒకసారి చూడ్డానికి కొంతమంది గంటల తరబడి ఆ సెంటర్‌లో గడుపుతున్నారంటే పిచ్చివాళ్ళు అనుకున్నాడు మోహన్... కాని....ఆరోజు నుంచి మోహన్ కూడా ఆ పిచ్చివాళ్ళలో ఒకడయి పోయాడు.

కాదా మరి....ఆహా ఏమి అందం... ఆ సృష్టికర్తే మళ్ళీ యిప్పుడు పంకజాన్ని చూస్తే నేనే ఈ అందాన్ని సృష్టించానా అని ఆశ్చర్యపోకమానడు.

మన్మధుడు చూస్తే ఇంక రతీదేవికి సవతిపోరు తప్పదేమో!

ఆడతనపు ప్రతి వంపుల్లో అందం తిష్టవేసి కూర్చున్నట్లుంటాయ్ ఆమె అందాలు.

* * *

కాలం గడుస్తొంది. పంకజం ఆరాధనలో మోహన్ డిగ్రీ పూర్తి చెయ్యడం ఉద్యోగాలవేట ప్రారంభించడం కూడా జరుగుతోంది.

ఆరోజు మోహన్ చాలా అప్‌సెట్ అయ్యాడు. ఇంచుమించు వచ్చేసినట్లుగానే ఉంది అనే ఉద్యోగం వూడిపోయింది.

'ఇప్పటివరకు నీకోసం నీ చదువు కోసం ఖర్చు చేసింది చాలు. పెళ్ళి కెదిగిన యిద్దరమ్మాయిలు వున్నారు. ఇదే ఆఖరి ఖర్చు..... ఈ పదివేలు మీ అమ్మ బంగారు గాజులు పెట్టి యిస్తున్నాను అంటూ మోహన్ తండ్రి పదివేలు మోహన్ చేతిలో పెట్టాడు.

ఉద్యోగం వస్తుందని నమ్మకం కల్పించిన నాగరాజు చేతిలో ఆ పదివేలు అలాగే పెట్టాడు మోహన్.

నాగరాజు మోసం చేసాడు. అతి కష్టం మీద ఓ రెండువేలు మాత్రం నాగరాజు దగ్గరనుంచి రికవర్ చెయ్యగలిగాడు మోహన్. ఈ విషయం తండ్రికి తెలిస్తే తట్టుకో గలడా? ఏ ముఖం పెట్టుకుని ఇంటికెళ్ళ గలనన్నదే మోహన్ ఆలోచన.

ప్రస్తుతకాలమాన పరిస్థితులు గమనిస్తూ ఉంటే తనలాంటి వాడికి ఆఫ్టరాల్ తనకున్న ఈ డిగ్రీకి ఈ రోజుల్లో ఉద్యోగం రావడం కలే. తల్లిదండ్రుల చీదరింపులు - అక్కచెల్లెళ్ళ జాలి చూపులు - ఇంట్లో తిష్టవేసిన దరిద్ర దేవత వెకిలి నవ్వులు భరించలేడు. ఆలోచనలోపడి కొట్టు కుంటున్నాడు మోహన్.

'ఏంటి బ్రదర్ ఆలోచనల్లో పడి తేలిపోతున్నావు. అంత ఆలోచించాల్సిన పని లేదు. రోజులు మారిపోయాయి. ఆ జమిందారు గారికి పంకజం మీద మోజుతీరి పోయింది. ఇప్పుడు పంకజం పబ్లిక్ ప్రాపర్టీ అయిపోయింది. అయితే రేటుకాస్త ఎక్కువనుకో..... టీ షాపు యజమాని రంగారాజు చెప్పుకుపోతున్నాడు. ఎందు కంటే మోహన్ అక్కడకు రావడం పంకజం కోసం ఎదురుతెన్నులు చూడటం ఒక్కసారి ఆమె కన్పిస్తే ఆ రోజుకు పనయిపోయినట్లే సంతృప్తిగా అక్కడ నుంచి వెళ్ళడం రంగరాజుకు తెలుసుకనక.

తను ఆలోచిస్తున్నది వేరు... రంగరాజు చెప్పిన విషయం వేరు అయినా రంగరాజు మాటలతో మోహన్ కొత్త ఆలోచనలు మొదలయ్యాయ్.

'రంగరాజూ... నువ్వు చెప్పేది నిజమా!' ఆశ్చర్యంగా అడిగాడు.

'అవును నూటికి నూరుపాళ్ళు... కానిరేటు....వెయ్యిరూపాయలు... ఒక రాత్రికి.'

మోహన్ లేచాడు. ఇంటికెళ్ళి నీట్‌గా షేవ్ చేసుకున్నాడు. తెల్లటి లాల్చీ పైజమా ధరించాడు. జేబులో డబ్బులు రెండువేలు పెట్టుకున్నాడు. పెట్టె అడుగున మూడు రోజులక్రిందట కొని కవర్లో పెట్టుకున్నవి కూడా తీసి యింకో జేబులో పెట్టుకున్నాడు. మోహన్ పంకజం యింటివైపు దారితీసాడు.

* * *

'రండి' నవ్వుతూ ఆహ్వానించింది పంకజం. భౌతిక దేహంతో స్వర్గంలో అడుగుపెట్టిన మొట్టమొదటి మానవుడు తనేనేమో అనుకున్న ఫీలింగు తోడవ్వగా లోనికి నడిచాడు మోహన్.

కలలో కూడా ఊహించని అవకాశం - అద్భుతమైన సౌందర్యం నాగుబాము లాంటి జడలా మత్తెక్కిస్తున్న మల్లెల గుబాళింపు 'ఊ రండి.... ఇంతవరకు వచ్చాక ఇంక సంకోచం ఎందుకు?' ఇంట్లోకి వెళ్ళాక...రెండుచేతులు చాచి నవ్వుతూ ఆహ్వానించిన పంకజం.... ఓ విద్యుల్లతలా కన్పిస్తుంది... అంతదగ్గర్లో పంకజాన్ని చూడడం మోహన్‌కి అదే మొదటిసారి. చేతలు చాచి ఆహ్వానిస్తున్న పంకజం... చంద్రబింబంతో పేర్చిన తారా తోరణంలా తళుకుమంటున్న తడిపెదాలు... పరిపూర్ణ సౌష్టవంతో రెచ్చగొడుతున్న వక్షస్థలం. మంత్రముగ్ధుడిలా ముందుకెళ్ళి ఆమె బాహువుల్లో బంధీ అయ్యాడు. తర్వాత ఏమయిందో అతనికి తెలియలేదు. గుట్టలు



పోసిన మల్లెల్లో మత్తుగా దొర్లినట్లు స్వర్గలోకపు అంచులు తాకివచ్చినట్లు వంట్లోని ప్రతి అణువులోని ఆతృత.......తొందరపాటు ....టెన్షన్....రిలీజ్ అయి మొత్తం శరీరానికి స్వస్థత చేకూరి....తియ్యని మత్తుని అనుభవిస్తున్నట్లు అలా ఎంతసేపున్నాడో అతనికే తెలియదు. లేచి చూసేసరికి పంకజం పక్కనలేదు. జరిగిన పరిణామాలకు సాక్ష్యం చెబుతున్నట్లుగా నలిగిన మల్లెలు... చెదిరిన దుప్పటి తప్ప.

జేబులు తడుముకున్నాడు జేబులోని డబ్బు ఉంది. కాని ఉత్తరం ఆ పాకెట్ లేవు... ఏమయ్యాయి. చెప్మా.... వెతకడం మొదలు పెట్టాడు.

'ఏమిటి వెతుకుతున్నారు' చేతిలో పాలగ్లాసుతో వచ్చింది పంకజం.

'అది....అది'

'ఇవేనా?' మంచం పక్కనే ఉన్న టీ పాయ్ అడుగున పెట్టివున్నవి తీసి చూపిస్తూ అడిగింది పంకజం.

'అవే.......అవే....... అవి మీకెలా వచ్చాయ్....'

'అది చెప్పాల్సినంత అవసరం లేదుకాని.... నీ ఉత్తరం చదివాను - ముందు ముందు.... చాలా జీవితం ఉన్న కుర్రాడివి.... ఇదేం పని....?

నాదో విషాద కథ.... ఇంక నేను బతకడం అనవసరం.

'జీవితంలో విషాదం లేనిదెక్కడ?' విషాదానికి భయపడి ప్రాణాలు తీసుకుంటే ఈ ప్రపంచంలో మానవులసలు మిగులుతారా? పోనీ నీ విషాద కథ ఏమిటో చెబుతావా? ఇదుగో ఈ పాలు త్రాగు....

మంత్ర ముగ్ధుడిలా పాలగ్లాసు నందుకుని త్రాగాడు.

'చెప్పు'

కథ చెప్పడం ప్రారంభించాడు.

కేవలం ఆర్థిక సమస్యలతో జీవితాన్ని అంతం చేసుకోవాలనుకుంటున్నావు అవునా?

'అవును'

'సరే..... ఆర్థికంగా నేను సహాయపడతాను. ఇంక ఆ వూహ విరమించుకుంటావా?'

'మీరా?.... మీకు...నాకు. ...ఏమిటి సంబంధం?'

"చనిపోయేముందు నా పొందుకోరి



**గాసిప్స్ వుండాలి**

సినిమాల్లో కేరఫ్రీ బర్డ్‌గా నటించిన దీప్తి నిజజీవితంలో కేరఫ్రీగానే వుంటుంది. ముఖ్యంగా జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకి తడుముకోకుండా సమాధానం చెప్తుంది. 'ఇటీవల 'కామ' అనే సినిమాలో అశోక్ కుమార్ మిమ్మల్ని అర్ధనగ్నంగా తేనెతో అభిషేకించాడు మీరు ఇబ్బందిగా ఫీలవ్వలేదూ...' అంటే, 'ఇదే ప్రశ్న నన్ను చాలా మంది అడు గుతూ వుంటారు. అసలెందుకు మొహ మాటపడాలి. ఈ థాట్‌ని గురించి డైరెక్టర్‌గారు చెప్పినప్పుడు నేనే ఎంకరేజ్ చేశాను. ఎంత సెక్సీ ఎక్స్‌ప్రెషనుంది అందులో. అందులో ఎక్సెల్ చేశాను. ఏవేవో రాశారు. గాసిప్స్ వుండాలి. అవసరమే. కానీ మరీ సినిమానీ, నటినీ చావుదెబ్బ కొట్టే గాసిప్స్‌ని చూసి జాలి పడతాను' అంది దీప్తి.

తృప్తిగా చనిపోదామనుకున్నావు. నాకు నువ్విచ్చిన ప్రాధాన్యతకు ముచ్చటపడి చేస్తున్నదనుకో..." నవ్వుతూ అంది పంకజం.

"బహుశా మీరు హేళన చేస్తున్నారను కుంటున్నాను. - "

'కాదు. చెబుతున్నది నిజం. అయితే నీకీ సహాయం చెయ్యడానికి ప్రత్యేకమైన కారణాలేమీ లేవు. అవకాశం - పరిస్థితులు అలా వచ్చాయ్. కేవలం ఆర్థిక సమస్యలకు ఓ నిండు ప్రాణం బలవ్వడం నేను ఊహించలేక పోతున్నాను. అందుకే నీకు నేను ఆర్థిక సహాయమందిస్తానంటున్నాను. నా దగ్గర డబ్బుంది. అది ఓ మంచి పనికి ఉపయోగించినట్లు కూడా అవుతుంది కదా!

ఆరోజు నుంచి మోహన్ జీవితం ఓ వింత మలుపు తిరిగింది.

తర్వాత చాలాసార్లు పంకజంను కలిసాడు. సహాయం పొందాడు.

ఓ సారి గౌరవ సూచకంగా పంకజం పాదాలను స్పృశిస్తూ నమస్కారంచేసాడు.

'ఇదేమిటి?' అడిగింది పంకజం నవ్వుతూ..

'మీరు నాకంటే పెద్దవారు... మీరు నాకో దేవతతో సమానం'

'నిజమా?!' అదోలా నవ్వుతూ అంది పంకజం.... ఆ నవ్వు ముల్లులా గుచ్చుకుని విలవిలలాడాడు మోహన్....... మోహన్ పరిస్థితిని గమనించి పంకజం అంది.'

"మోహన్.... నువ్వు చెప్పింది నిజం... నేనిన్నాళ్ళకు పెద్దదాన్నయాను. నన్ను మనఃపూర్తిగా అభిమానించేవాళ్ళు, గౌరవించే వాళ్ళను సంపాదించుకున్నాను. ఈ నలభై ఏళ్ళలో ఎంతోమంది కోర్కెలు తీర్చాను. వాళ్లంతా పొగిడారు. ఆకాశానికెత్తేసారు. వెలలేని కానుకలు యిచ్చారు. కాని అదంతా నా అందానికి వెల.... వాళ్ళ క్షణికావేశానికి రేటు... కాని.... నీ అభిమానంలో ........ నీగౌరవంలో ....... కల్తీలేదు. అదృష్టవంతురాల్ని. నేను ఎదిగిపోయినట్లు, ఎంతో పెద్దదాన్నయి పోయినట్లు ఫీలింగు కల్గుతోంది." పంకజం కళ్ళల్లో తడి.

* * *

ఊహల్లోంచి వాస్తవంలోకి వచ్చాడు మోహన్. ఇప్పుడు మోహన్ ఓ పెద్ద ఆఫీసరు రేంకులో ఉన్న ఉద్యోగి... కార్లు....మేడలు.. ఐశ్వర్యం అంతస్థు అన్నీఉన్న అధికారి... అయినా యిన్నిటికీ మూలం పంకజం ఆనాడిచ్చిన చేయూతే అన్న విషయం మర్చిపోని నిగర్వి. ఎన్నోసార్లు పంకజాన్ని తనతో తీసుకు వెళ్ళి తనయింట్లో ఓ గౌరవ స్థానంలో ఉంచాలని అనుకున్నాడు. విషయాలన్నీ భార్యతో కూడా చెప్పాడు. ఆమె కూడా అంగీకరించింది. కాని పంకజం మాత్రం అందుకు అంగీకరించలేదు. 'వద్దు మోహన్... నీ మనసులో ఉన్న అభిమానం చాలు' అని సున్నితంగా తిరస్కరించింది. మోహన్ ఇంక చేసేదేంలేక అప్పుడప్పుడూ వచ్చి పంకజాన్ని చూసి పోతూఉంటాడు. మోహన్ చూసినప్పుడు - మోహన్‌లోని కృతజ్ఞతాభావం గౌరవభావం చూసాక... పంకజం కళ్ళలో కోటి కాంతులు... .... మెరుస్తూంటాయి. Ⓜ